**అనామిక**

సబ్-లెఫ్టినెంట్ అనామిక బీ రాజీవ్ ప్రతిష్ఠాత్మక 'గోల్డెన్ వింగ్స్'ను జూన్ 9న అందుకున్నారు. అనంతరం భారత నౌకాదళంలో మొదటి మహిళా హెలికాప్టర్ పైలట్ అయ్యారు. తమిళనాడులోని అరక్కోణంలో జరిగిన పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆమె ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. అలాగే లఢఖ్‌కు చెందిన మొదటి కమిషన్డ్ నౌకాదళ అధికారి లెఫ్టినెంట్ జమ్యాంగ్ త్సెవాంగ్ కూడా క్వాలిఫైడ్ హెలికాప్టర్ పైలట్‌గా పట్టభద్రురాలయ్యారు. మొత్తం 21 మందికి గోల్డెన్ వింగ్స్ అందజేశారు. అనామిక రాజీవ్ సీ కింగ్స్, ఏఎల్‌హెచ్ ధ్రువ్స్, చేతక్స్, ఎంహెచ్-60ఆర్ వంటి హెలికాప్టర్లు నడపడానికి అర్హత సాధించిన తొలి మహిళా పైలట్‌గా నిలిచారు.

# ఇందిరాగాంధీ జాతీయ పార్క్ ఏ జిల్లాలో ఉంది?




**1. కింది వాటిలో భారతదేశాన్ని మిగిలిన ఆసియా నుంచి వేరు చేసే పర్వత శ్రేణుల్లో లేనిది?**
1) హిందూకుష్ పర్వతాలు
2) కారకోరం పర్వత శ్రేణి
3) హిమాలయాలు
4) అరకాన్‌యోమా

**2. కింది ప్రకటనలను పరిగణించండి?**
నిశ్చిత వాక్యం (ఎ): భారత తూర్పు తీరాల్లో మంచి ఓడరేవులు, నౌకాశ్రయాలను అభివృద్ధి చేయడం చాలా కష్టం
కారణం (ఆర్): తూర్పు తీరాలు చాలా పొడవైన ఖండాంతర షెల్ఫ్‌ను 500 కి.మీ. కలిగి ఉంటాయి
1) ఎ, ఆర్ సరైనవి. ఆర్, ఎ కు సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవి.
ఆర్, ఎ కు సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ సరైనది కాదు
4) ఎ, ఆర్ సరైనవి కావు

**3. నైరుతి రుతుపవనాలను స్వీకరించే దేశంలోని చివరి భాగం?**
1) అహ్మదాబాద్ 2) నాగపూర్
3) భువనేశ్వర్ 4) హైదరాబాద్

**4. దేశంలోని కింది నగరాలను భూమధ్య రేఖ నుంచి పెరుగుతున్న అక్షాంశ క్రమంలో అమర్చండి?**
ఎ. గ్వాలియర్ బి. నాగపూర్
సి. భోపాల్ డి. హైదరాబాద్ ఇ. పూనా
1) డి, ఇ, బి, సి, ఎ 2) ఇ, డి, సి, బి, ఎ
3) డి, ఇ, ఎ, సి, బి 4) ఇ, డి, బి, ఎ, సి

**5. దక్షిణం నుంచి ఉత్తరానికి అండమాన్, నికోబార్ ద్వీప సముదాయాన్ని సరిగా ఏర్పాటు చేయండి?**
ఎ. గ్రేట్ నికోబార్ బి. లిటిల్ అండమాన్
సి. కార్ నికోబార్ డి. సౌత్ అండమాన్
1) డి, సి, బి, ఎ 2) సి, బి, ఎ, డి
3) ఎ, సి, బి, డి 4) డి, బి, ఎ, సి

**6. కింది వాటిని జతపర్చండి.**
ఎ. హిమాద్రి 1. అత్యున్నత హిమాలయాలు
బి. హిమాచల్ 2. నిమ్న హిమాలయాలు
సి. శివాలిక్ 3. బాహ్య హిమాలయాలు
డి. సహ్యాద్రి 4. పశ్చిమ కనుమలు
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-3, బి-4, సి-2, డి-1

**7. కింది నదులు, వాటి జన్మస్థలాలతో జతపర్చండి.**
ఎ. జీలం 1. రాకాస్ సరస్సు
బి. చీనాబ్ 2. వెరినాగ్
సి. సట్లెజ్ 3. రోహతంగ్ కనుమ
డి. బియాస్, రావి 4. బారాలాచా లా కనుమ
1) ఎ-2, బి-1, సి-4, డి-3
2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-4, బి-3, సి-2, డి-1

**8. చోటానాగపూర్ పీఠభూమిని 'రూర్ ఆఫ్ ఇండియా'గా పిలవడానికి కారణం?**
1) జర్మనీలోని రూర్ లాగే ఈ పీఠభూమి కావడం
2) జర్మనీలోని రూర్ లాగే ఇది జల విద్యుదుత్పాదనకు నెలవు కావడం
3) జర్మనీలోని రూర్ లాగే ఇది కూడా ఖనిజాలకు ఖాజాని కావడం
4) పైవన్నీ

**9. ప్రతిపాదన (ఎ):** చెరకు పంటకు ఉష్ణమండల ప్రాంతాలు అనుకూలమైనవి
**కారణం (ఆర్):** ఉష్ణమండల ప్రాంతాల్లో పొగమంచు చాలా తక్కువగా ఏర్పడుతుంది
1) ఎ, ఆర్ సరైనవి. ఎ కు ఆర్ సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవి.
ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
3) ఎ సరైనది, ఆర్ సరైనది కాదు
4) ఎ సరైనది కాదు, ఆర్ సరైనది

**10. కింది వాటిలో ఏ జలపాతం ఆంధ్రప్రదేశ్‌లో ఉంది?**
1) కెప్సి జలపాతం
2) తలకోన జలపాతం
3) జోగ్ జలపాతం
4) శివసముద్రం జలపాతం

**11. పశ్చిమం నుంచి తూర్పు వైపు ఉన్న నగరాలు వరుసగా..**
1) రాజ్‌కోట్, బరోడా, ఖరగ్‌పూర్, బిలాస్‌పూర్
2) బికనీర్, అలీఘర్, దర్భంగా, నౌగంగా
3) ఇండోర్, రూర్కెలా, అగర్తలా, జంషెడ్‌పూర్
4) నాసిక్, ఔరంగాబాద్, బెర్హంపూర్, నాందేడ్

**12. కింది వాటిని జతపర్చండి?**
ఎ. కంజర్ ఘాటి జాతీయ పార్క్ 1. ఛత్తీస్‌గఢ్
బి. నాగర్‌హోల్ జాతీయ పార్క్ 2. హర్యానా
సి. కుఫ్రి వన్యప్రాణి శాంక్చువరీ 3. హిమాచల్‌ప్రదేశ్
డి. సుల్తాన్‌పూర్ బర్డ్ శాంక్చువరీ 4. కర్ణాటక
1) ఎ-3, బి-2, సి-1, డి-4
2) ఎ-1, బి-4, సి-3, డి-2
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**13. కింది రక్షిత ప్రాంతాలను పరిశీలించండి.**
ఎ. బందీపూర్ బి. భితర్‌కనిక
సి. మానస్ డి. సుందర్బన్స్
పై వాటిలో వేటిని టైగర్ రిజర్వులుగా ప్రకటించారు?
1) ఎ, బి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**14. కింది కొండలు, అవి ఉండే ప్రాంతాలను పరిశీలించండి.**
ఎ. యాలకుల కొండలు- కోరమాండల్ తీరం
బి. కైమూర్ కొండలు- కొంకణ్ తీరం
సి. మహదేవ్ కొండలు- మధ్య భారతదేశం
డి. మికిర్ కొండలు- ఈశాన్య భారతదేశం
పై వాటిలో సరిగా జతపరిచిన జంటలు ఏవి?
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) బి, డి

**15. హిమాలయాల్లో ప్రయాణిస్తున్నప్పుడు కింది వేటిని చూస్తాం?**
ఎ. లోతైన గార్జ్‌లు
బి. 'S' ఆకారపు మలుపు నదీ మార్గాలు
సి. సమాంతర పర్వత శ్రేణులు
డి. నిటారుగా ఉండటం వల్ల కొండచరియలు విరిగిపడటం
పై ఏ అంశాల ఆధారంగా హిమాలయాలు యంగ్ ఫోల్డ్ మౌంటెయిన్స్ అని చెప్పగలవు?
1) ఎ, బి 2) ఎ, బి, డి
3) సి, డి 4) ఎ, బి, సి, డి

**16. కింది వాటిని పరిశీలించి, సరైన వాక్యాన్ని ఎంచుకోండి?**
నిశ్చిత వాక్యం (ఎ): ఎల్లప్పుడూ భూమికి చంద్రుడికి చెందిన ఒకే పార్శ్వం కనిపిస్తు ఉంటుంది
హేతువు (ఆర్): చంద్రుడు 23 1/2 రోజుల్లో స్వీయ అక్షం మీద భ్రమిస్తూ ఉంటాడు. దాదాపు ఒకే సమయంలో భూమిని చుట్టడం జరుగుతుంది
1) ఎ, ఆర్ సరైనవి. ఎ కు ఆర్ సరైన వివరణ
2) ఎ, ఆర్ సరైనవి.
ఎ కు ఆర్ సరైన వివరణ కాదు
3) ఎ నిజమైనది, ఆర్ తప్పు
4) ఎ తప్పు, ఆర్ నిజమైనది

**17. గుజరాత్ పోర్‌బందర్ నుంచి ప్రారంభమై అసోంలోని సిల్చార్ సమీపంలో ఎన్‌హెచ్-37 జంక్షన్ వద్ద ముగిసే రహదారి ఏది?**
1) ఎన్‌హెచ్-27 2) ఎన్‌హెచ్-22
3) ఎన్‌హెచ్-68 4) ఎన్‌హెచ్-42

**18. ఒక ప్రయాణికుడు మంగళూరు, పారాదీప్, కరైకాల్, ట్యూటికోరిన్‌లకు వెళ్లాలనుకుంటే కింది వాటిలో అతడు ఏ రాష్ర్టానికి వెళ్లాల్సిన అవసరం ఉండదు?**
1) ఒడిశా 2) తమిళనాడు
3) గుజరాత్ 4) కర్ణాటక

**19. జనాభా ఆధారంగా సరైన ఆరోహణ క్రమాన్ని గుర్తించండి?**
1) పశ్చిమ బెంగాల్, బీహార్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్
2) బీహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
3) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బీహార్
4) మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్

**20. కింది వాటిని జతపర్చండి.**
ఎ. ఎస్సీ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం 1. మిజోరం
బి. ఎస్సీ జనాభా తక్కువగా ఉన్న రాష్ట్రం 2. ఉత్తరప్రదేశ్
సి. ఎస్టీ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం 3. గోవా
డి. ఎస్టీ జనాభా తక్కువగా ఉన్న రాష్ట్రం 4. మధ్యప్రదేశ్
1) ఎ-2, బి-1, సి-4, డి-3
2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-1, సి-3, డి-4
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**21. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నైరుతి రుతుపవన కాలం ఏది?**
1) జూన్-సెప్టెంబర్ 2) జూలై-సెప్టెంబర్
3) జూన్-డిసెంబర్ 4) జూలై-డిసెంబర్

**22. ఇందిరాగాంధీ జాతీయ పార్కు ఏ జిల్లాలో ఉంది?**
1) చిత్తూరు 2) కర్నూలు
3) విశాఖ 4) కృష్ణా

**23. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా విస్తరించి ఉన్న నేలలు?**
1) ఒండ్రు 2) లాటరైట్
3) ఎర్ర 4) నల్లరేగడి

**24. ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత పొడవైన తీర రేఖను కలిగిన జిల్లా?**
1) విజయనగరం 2) తూర్పుగోదావరి
3) విశాఖపట్నం 4) శ్రీకాకుళం

**25. కింది వాటిని జతపర్చండి.**
మారు పేరు గ్రహం
ఎ. గ్రీన్ ప్లానెట్ 1. శుక్రుడు
బి. వలయ గ్రహం 2. అంగారకుడు
సి. అరుణ గ్రహం 3. వరుణుడు
డి. వేడి గ్రహం 4. శని
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-2, డి-1
4) ఎ-3, బి-4, సి-1, డి-2

**26. అగ్నిశిలలకు సంబంధించి కింది వాటిలో సరికానిది?**
1) అగ్నిశిలల్లో శిలాజాలం ఉండదు
2) అగ్నిశిలల్లో సిలికా నిక్షేపాలు ఉంటాయి
3) అగ్నిశిలల్లో సహజ వాయువు నిక్షేపాలుంటాయి
4) అగ్నిశిలలు ముద్దగా ఉంటాయి

**27. కింది వాక్యాలను గమనించి, సరైనవి ఎంచుకోండి?**
ఎ. భూమధ్య రేఖా ప్రాంతంలో సంవత్సరాన్ని సాధారణంగా నాలుగు రుతువులుగా విభజిస్తారు
బి. మధ్యధరాలో వేసవిలో అధిక వర్షపాతం ఉంటుంది
సి. చైనా రకం శీతోష్ణస్థితిలో సంవత్సరం మొత్తం వర్షపాతం ఉంటుంది
డి. ఎత్తయిన ప్రాంతాల్లో వివిధ రకాల వాతావరణ మార్పులు కలుగుతాయి
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) సి, డి

**28. ఏ కారణం వల్ల వివిధ రుతువుల్లో పగటిపూట, రాత్రిపూట నిడివి (లెంత్ ఆఫ్ టైమ్)లో మార్పులు సంభవిస్తాయి?**
1) భూమి దాని అక్షంపై పరిభ్రమించడం వల్ల
2) భూమి దీర్ఘవృత్తాకార పరిధిలో సూర్యుని చుట్టూ పరిభ్రమించడం వల్ల
3) ఆ ప్రదేశ అక్షాంశ స్థితి కారణంగా
4) వాలుగా ఉండే అక్షంపై భూమి పరిభ్రమించడం వల్ల

**29. దక్షిణార్ధ గోళంలో పశ్చిమ పవనాలు (Westerlies) ఉత్తరార్ధ గోళంలో కంటే పటిష్ఠంగా ఉంటాయి. ఎందుకు?**
ఎ. ఉత్తరార్ధ గోళంతో పోలిస్తే దక్షిణార్ధ గోళంలో ఉపరితలం తక్కువగా ఉంటుంది
బి. ఉత్తరార్ధ గోళంతో పోలిస్తే దక్షిణార్ధ గోళంలో కోరియాలిస్ బలం ఎక్కువగా ఉండటం
పై స్టేట్‌మెంట్లలో సరైనది ఏది?
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**30. వర్షం కురిసేటప్పుడు ఆకాశంలో ఉరుములు ఏర్పడటానికి కారణం?**
ఎ. ఆకాశంలో క్యుములోనింబస్ మేఘాలు ఒకదానితో ఒకటి కలవడం వల్ల
బి. నింబస్ మేఘాలను వేరు చేసే మెరుపులు
సి. గాలి, నీటి బిందువులు అతివేగంగా పైకి పయనించడం
పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
1) ఎ 2) బి, సి
3) ఎ, సి 4) ఏదీకాదు

**31. తూర్పు కనుమలను వివిధ రాష్ర్టాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు. కొండలను సరిగ్గా పరిశీలించి సరైన రాష్ర్టాలతో జతపర్చండి?**
ఎ. మహేంద్రగిరి 1. ఒడిశా
బి. వెలిపాల కొండలు 2. ఆంధ్రప్రదేశ్
సి. జింజి, జవ్వాది కొండలు 3. తమిళనాడు
డి. మహదేవేశ్వర కొండలు 4. కర్ణాటక
ఇ. జింద‌గడ 5. ఆంధ్రప్రదేశ్
1) ఎ-2, బి-5, సి-4, డి-1, ఇ-3
2) ఎ-3, బి-1, సి-5, డి-2, ఇ-4
3) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
4) ఎ-4, బి-2, సి-3, డి-5, ఇ-1

**32. కొన్ని ముఖ్యమైన బీచ్‌లు, అవి ఉన్న రాష్ర్టాలతో జతపర్చండి.**
ఎ. కార్వార్ బీచ్ 1. కర్ణాటక
బి. జుహూ బీచ్ 2. మహారాష్ట్ర
సి. అగోండా బీచ్ 3. గోవా
డి. వర్కలా బీచ్ 4. కేరళ
ఇ. గోపాలపురం బీచ్ 5. ఒడిశా
1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5
2) ఎ-3, బి-1, సి-5, డి-2, ఇ-4
3) ఎ-2, బి-5, సి-4, డి-1, ఇ-3
4) ఎ-4, బి-2, సి-3, డి-5, ఇ-1

**33. దేశంలో ఎత్తయిన ప్రాంతంలో ఉన్న సరస్సు ఏది?**
1) దాల్ 2) ప్యాంగాంగ్
3) ఉలార్ 4) త్సో లామో

**34. విస్తీర్ణ పరంగా మహాసముద్రాలను ఆరోహణ క్రమంలో అమర్చితే వాటి సరైన వరుస క్రమాన్ని గుర్తించండి?**
1) ఆర్కిటిక్, అంటార్కిటిక్, అట్లాంటిక్, హిందూ, పసిఫిక్
2) ఆర్కిటిక్, అంటార్కిటిక్, హిందూ, అట్లాంటిక్, పసిఫిక్
3) అంటార్కిటిక్, ఆర్కిటిక్, అట్లాంటిక్, హిందూ, పసిఫిక్
4) అట్లాంటిక్, ఆర్కిటిక్, అంటార్కిటిక్, పసిఫిక్, హిందూ

**సమాధానాలు**

1-4, 2-1, 3-1, 4-1, 5-3, 6-1, 7-2, 8-3, 9-1, 10-2, 11-3, 12-4, 13-2, 14-3, 15-4, 16-4, 17-1, 18-3, 19-1, 20-1, 21-1, 22-3, 23-3, 24-4, 25-3, 26-3, 27-4, 28-4, 29-1, 30-2, 31-3, 32-1, 33-4, 34-2.

జీ గిరిధర్
సివిల్స్ ఫ్యాకల్టీ
బీసీ స్టడీ సర్కిల్, హైదరాబాద్
9966330068

